# ఇదేం న్యాయం....?

రచన :
''శారద''

నాజీవితం కొంతవరకూ ఆనందంగానే నడిచింది. అయితే మరికొన్నిరోజులకే నాజీవితం దుఃఖానికి స్వాగతంయిచ్చింది. 'ఆడదై పుట్టేకంటే అడవిలో మానై పుట్టితే మేలు' అన్న సామెతకు నాజీవితంలో యెక్కువ ప్రాధాన్యం యివ్వబడింది.

రాకాసిమల్లే మశూచికం మావూరుని చుట్టేసింది. లెక్కలేనన్ని, నోరులేని జంతువుల్ని అమ్మకులు ఆహారంగా అమర్చినా, ఆకలితీరలేదు సరిగదా; ఆగ్రహం తగ్గలేదు మామీద. ఆతల్లి దయ మా యింటివేపు పారింది. నాముద్దుచిట్టి, ఆమెకు అనువుగా కన్పించాడు.

వాడి రూపే మారిపోయింది! మా ఆయన యెక్కువ చదువుకొన్నవారవటంవల్ల, దానికి వైద్యసంబంధమైన జాగ్రతలు తీసికోవలన్నారు. అది అంటురోగమన్నారు. 'అది నిజమే' అనుకొన్నా 'ఊరవతలకి నాచిన్నినాయిన్ని పంపెయ్యాలన్నారు.'

'మరి నేను యింక చెప్పేదేముంటుంది? అని అడిగారు. అంటురోగంకాబట్టి అతను అసలే చూడరు. చూడండి! ఇద్దరికీ బాధ్యతకల బిడ్డమీద తండ్రిసంగతి. స్త్రీఋణం మీరు యెప్పుడైనా, యెలాగైనా తీర్చుకోగలరేమో వూహించుకోండి. మీరు చేసే వుపకారంఒకటే. స్త్రీకి ఆస్తిహక్కులక్కరలేదు. అందరికిమల్లే స్వేచ్ఛ అవసరంలేదు. సిగ్గు సిగ్గు! ఊహించుకోండి.మీవంశాన్ని నిలబెట్టటానికి, ప్రాణాలని అర్పించేస్త్రీలున్నారు. మీ కామబాధ తీర్చటానికి ఆరోగ్యం, అందం గోల్పోయి, జీవచ్ఛవాలయ్యే స్త్రీలున్నారు—

అని అనుకొన్నాను మనస్సులో పురుష ప్రకృతి గురించి. పైకిఅంటే... నాకు అలవాటుగా నుండే ఆ పిడకచెయ్యి వుద్రేకం రుచిచూడవలసి వస్తుందేమోనని.

నాచిట్టితండ్రి ఆతల్లికి బలిఅయ్యాడు. కాని, ఆతల్లి నన్నుకూడా లోబరుచుకొంది. నా చిట్టితండ్రిని, ఆహారంగా దీసికొని, ఆకలితీరక కాబోలు నన్నుకూడా తినాలలి చూసింది.

అంతవరకూ నున్నగానుండే నాబుగ్గలు పనసకాయకుమల్లే గరుకులుతేరేయి. నాజీవికళ నసించింది. నాజుత్తు అంతకంతకీ మాఆయన ప్రేమకుమల్లే తగ్గిపోయింది.

అదొక్కటే లోటైనట్టు ఒక కన్ను కూడా మాయమయింది. మరి బ్రతకటంమాత్రం జరిగింది.

అదిమొదలు మా ఆయనలో ఒక విచిత్రకరమైన మార్పువచ్చింది. ''ఛీ! దరిద్రగొట్టు ముఖం నువ్వూను'' అన్నమాటలు, అతనికి పర్యాయపదాలయ్యాయి.

'మరి సుమతికథను మాచే వల్లెవేయించగలరూ? మీకువచ్చే జబ్బులకు రోగాలకూ మేము భాగస్వాములుగా వుంటాముకదా! మాయెడల కృతజ్ఞత యేదీ? పోనీ విశ్వాసమేనా వద్దా?

అంతకంటె ఆశ్చర్యం కలిగించింది యీ సంగతి. కర్ణాకర్ణిగ విన్నాను. మాఆయన రెండో పెళ్లికి ప్రయత్నాలు చేస్తున్నారని.

ఆనాడు బంగారము (అమ్మవారు వచ్చిందని తీసినబంగారము) అడిగితే 'అదొక్కటే తక్కువ' అని చులాగ్గా అన్నారు. ఇందుకేనా? 'మాకూ మానవత్వంలేదూ?'

బట్టలొడిగి, బట్టమార్చినట్లే, సుమతి అనసూయ కథలతో మా మెడల వంచుతారా?

చిన్నవయస్సులో భర్త పోయినా పునర్వివాహం అంగీకరించరు.

మరి యీపనియేమిటి? ఇది పురుషులకు న్యాయమేనా?